క్లుప్తంగా

ఘనంగా సమాన సంస్కార మహోత్సవం



భక్తులకు సందేశం ఇస్తున్న సచ్చిదానంద సరస్వతి మహాస్వామి

మీర్‌పేట: జిల్లెలగూడ ఓల్డ్ గాయత్రినగర్‌లోని శ్రీ శారదా లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆదివారం సమాన సంస్కార మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సచ్చిదానంద సరస్వతీ మహాస్వామి ముఖ్యఅతిథిగా హాజరై సనాతన హిందూ సమాజ పరిషత్, సమాన సంస్కార మహోత్సవం దివ్య సాన్నిధ్యం, పంచప్రాణ విధుల గురించి భక్తులకు వివరించినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు వెంకటేశ్వర రావు తెలిపారు. బ్రహ్మశ్రీ బంగారయ్య శర్మ, డా.కాశిరెడ్డి వెంకట్‌రెడ్డి, డా.అనంతలక్ష్మిలు పాల్గొని భక్తులకు సందేశం ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు వంటేరు నర్సింహరెడ్డి, ఆలయ కమిటీ ప్రతినిధులు రాజేశ్వర్‌రెడ్డి, దీక్షితులు, హరిబాబు, బాలస్వామి, సత్యనారాయణరెడ్డి, దామోదర్ రెడ్డి, బాజా కృష్ణ, ప్రభాకర్, వేణుమాధవ్ పాల్గొన్నారు.

అన్నదానం మహాదానం

మిస్ సౌత్ ఇండియా విజేత సుప్రియ, గైనకాలజిస్ట్ డా.మానస



అన్నదానం చేస్తున్న మిస్ సౌత్ ఇండియా విజేత సుప్రియ, డా.మానస

హుడాకాంప్లెక్స్: బడుగు బలహీన వర్గాల పేదల ఆకలిని తీర్చడమే తమ ఆశయమని ప్రముఖ వైద్యులు మానస అన్నారు. ఆదివారం గాంధీ ఆస్పత్రి వద్ద రోగులకు వారి కుటుంబ సభ్యులకు రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మిస్ సౌత్ ఇండియా విజేత సుప్రియ, ప్రముఖ గైనకాలజిస్ట్ డా.మానసలు హాజరై అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అన్నదానం మహాదానమని, ప్రతి ఒక్కరూ సేవాగుణం కలిగి ఉండాలని అన్నారు. ప్రతి ఆదివారం ఆసుపత్రి ఆవరణలో ప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు. పిల్లలు లేని అనాథ వృద్ధులు తాము నిర్వహిస్తున్న ఓల్డేజ్ హోంలో ఉచితంగా భోజనం, వసతి కల్పిస్తున్నామని చెప్పారు. ఇతర వివరాలకు ఫోన్–9701295527లో సంప్రదించవచ్చన్నారు. కార్యక్రమంలో డా.ఏవీ ఆనంద్, అనిల్‌కుమార్, ఫౌండర్ శంకర్, నిర్వాహకులు ప్రవీణ్‌గుప్తా, నాయుడు, ప్రకాశ్, చైతన్య, శివ పాల్గొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక



బీజేపీలోకి ఆహ్వానిస్తున్న శ్రీరాములు

బడంగ్‌పేట్: వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని మహేశ్వరం నియోజకవర్గం పార్టీ ఇన్‌చార్జి శ్రీరాములు యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం నాదర్‌గుల్‌లోని పార్టీ కార్యాలయంలో బడంగ్‌పేట కార్పొరేషన్‌కు చెందిన పలువురు యువకులు బీజేపీలో చేరారు. వారికి అందెల పార్టీ కండువాలు కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అందెల మాట్లాడుతూ.. సార్వత్రిక ఎన్నికలకు తక్కువ సమయం ఉందని అందరూ సమయం వెచ్చించి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ బడంగ్‌పేట కార్పొరేషన్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, బీజేవైఎం అధ్యక్షుడు రాళ్లగూడం రామకృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకులు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మల్లికార్జున స్వామి కల్యాణోత్సవం



స్వామివారి కల్యాణోత్సవం పాల్గొన్న భక్తులు

మీర్‌పేట: మీర్‌పేట కార్పొరేషన్ జిల్లెలగూడ దాసరి నారాయణరావు కాలనీలోని శ్రీ మల్లికార్జునస్వామి దేవాలయ 5వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం మల్లికార్జున స్వామి, శ్రీ రేణుకాఎల్లమ్మ కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. కల్యాణం అనంతరం సాయంత్రం భక్తులు అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, ఫ్లోర్‌లీడర్ భూపాల్‌రెడ్డి, కార్పొరేటర్ అనిల్‌యాదవ్, స్థానిక నాయకులు దీప్‌లాల్‌చౌహాన్, అర్కల కామేష్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బయో మైనింగ్‌తో సేంద్రియ ఎరువులు



జల్‌పల్లిలో బయోమైనింగ్ ద్వారా చెత్త వ్యర్థాలశుద్ధి



తుది దశలో జీవ ఎరువుగా మారిన వ్యర్థాలు

చెత్త వ్యర్థాల శుద్ధితో జీవ ఎరువు

పహాడీషరీఫ్: జల్‌పల్లి మున్సిపాలిటీలో ఏళ్ల తరబడి పేరుకుపోయిన చెత్త డంపింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు పడనున్నాయి బయో మైనింగ్ ద్వారా వ్యర్థాలను వివిధ దశల్లో శుద్ధి చేసి జీవఎరువుగా మార్చే ప్రక్రియ ప్రారంభమైంది. జల్‌పల్లి పెద్ద చెరువు ఒడ్డున నెల రోజుల నుంచి మిషన్ల ద్వారా కొనసాగుతున్న ఈ పనులు మరో నెల రోజుల పాటు జరుగనున్నాయి. మహానగర పాలక సంస్థల్లో కొనసాగిన ఈ సమీకృత ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ ప్రాజెక్ట్ తాజాగా మున్సిపాలిటీల్లో కూడా పట్టాలెక్కడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నాలుగు దశల్లో జీవ ఎరువులు..

మొదటగా ప్రొక్లెయినర్‌తో మిషన్లలో చెత్తను నింపుతారు. నాలుగు దశల్లో మిషన్లు జల్లెడ మాదిరిగా తిరుగుతూ వ్యర్థాలను శుద్ధి చేస్తాయి. 100 ఎంఎం కన్నా ఎక్కువ పరిమాణం కలిగిన పెద్ద పెద్ద ప్లాస్టిక్ బాటిళ్లు, దుస్తుల లాంటివి మొదటి దశలో బయటికి వస్తాయి. తర్వాత దశలో చిన్న సైజ్‌లో ఉండే వ్యర్థాలు బయటికి వస్తాయి. ఇలా మూడు దశల్లో వచ్చే వ్యర్థాలను సిమెంట్ పరిశ్రమలకు పంపిస్తారు. 8 ఎంఎం కన్నా తక్కువ పరిమాణం ఉండే వ్యర్థాలు చివరకు సేంద్రియ ఎరువుగా మారుతాయి. ఈ ఎరువును రైతులకు అందిస్తారు.

పార్కు ఏర్పాటుకు సన్నాహాలు

భూమిలో కరిగిపోయే సేంద్రియ పదార్థాలు, ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేసి.. అదే చెత్త కుప్ప ఉన్న చోట అనేక పొరలుగా నేలను చదును చేసి మొక్కలను పెంచడమే బయో మైనింగ్ లక్ష్యం. ప్రభుత్వ భూమి కావడంతో ఈ స్థలంలో చక్కటి పార్కు చేసేందుకు మున్సిపాలిటీ అధికారులు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే జల్‌పల్లి చెరువును సుందరీకరణ చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైన నేపథ్యంలో.. గుట్ట ఉన్న ప్రాంతంలో రాక్ గార్డెన్‌కు తోడు ఈ పార్కు కూడా ఏర్పాటు చేయడంతో ఈ ప్రాంతం పర్యాటక కేంద్రంగా మారే అవకాశం ఉంది.

గుట్టగా పేరుకుపోయిన వ్యర్థాలు

2016 ఏప్రిల్ 12వ తేదీన జల్‌పల్లి, పహాడీషరీఫ్, కొత్తపేట్, బాలాపూర్ పార్ట్ గ్రామాలతో కలిపి జల్‌పల్లి మున్సిపాలిటీని ఏర్పాటు చేశారు. తొలినాళ్ల నుంచి ఈ మున్సిపాలిటీలో చెత్త సమస్య నెలకొంది. రోజుకు 25 టన్నుల వరకు ఉత్పత్తి అయ్యే చెత్తను డంప్ చేసే విషయమై నిత్యం గొడవలు జరుగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలోనే కొన్నాళ్ల పాటు కార్గో రోడ్డులోని బీజాన్ గుట్ట...అపై వాదే ముస్తఫా బస్తీ వైపు జల్‌పల్లి చెరువు ఒడ్డున డంప్ చేయసాగారు. ఈ చెత్త ఏకంగా గుట్టలు గుట్టలుగా పేరుకుపోయి చెరువు పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. చివరకు ఈ సమస్య పరిష్కారం కోసం మున్సిపాలిటీ అధికారులు బయోమైనింగ్‌కు శ్రీకారం చుట్టారు.

శాశ్వత పరిష్కారం



మంత్రి సబితా ఇంద్రారెడ్డి చొరవతో జల్‌పల్లి మున్సిపాలిటీలో నెలకొన్న చెత్త డంపింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చేస్తున్నాం. బయో మైనింగ్ ద్వారా ప్రతి రోజు 400 టన్నుల చెత్తను శుద్ధి చేస్తున్నారు. చెత్త నుంచి సేంద్రియ ఎరువుల తయారీ చేస్తుండడంతో భూగర్భ జలాలు కలుషితం కాకుండా అరికట్టనట్లవుతోంది. లెగసీ పదార్థాలను శుభ్రం చేయడానికి బయోమైనింగ్, రెమిడియేషన్ ప్రక్రియ ఎంతో ఉపయోగపడుతుంది.

–ఎస్.వసంత, జల్‌పల్లి మున్సిపల్ కమిషనర్

కాంగ్రెస్‌తోనే పేదలకు మేలు



కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న మహిళలు

పహాడీషరీఫ్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మొండి వైఖరి కారణంగా పేద ప్రజలు అవస్థలు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహా రెడ్డి అన్నారు. జల్‌పల్లి మున్సిపాలిటీ శ్రీరాం కాలనీలో మాజీ వార్డు మెంబర్ దర్గయ్య, నవీన్ గౌడ్‌ల ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌కు చెందిన యువకులు, మహిళలకు శనివారం రాత్రి నర్సింహా రెడ్డి, బడంగ్‌పేట్ మేయర్ చిగురింత పారిజాతలు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నర్సింహా రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ వల్లే సామాన్య ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. జల్‌పల్లి మున్సిపాలిటీ ఇప్పటికీ ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని, దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా ప్రాంతాల్లో ఇప్పటికీ స్వచ్ఛమైన మంచినీరు అందించలేని పరిస్థితి నెలకొందన్నారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు యల్మేటి అమరేందర్ రెడ్డి, చిగురింత నర్సింహా రెడ్డి, నాయకులు సాదిక్ అహ్మద్ బామ్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్లకు న్యాయం చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

బడంగ్‌పేట్: రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ డీలర్లకు న్యాయం చేయాలని కోరుతూ.. రేషన్‌డీలర్ల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 3 నుంచి రేషన్ షాపులు బంద్‌కు పిలుపు నిచ్చిన సంగతి విధితమే. అందులో భాగంగా బడంగ్‌పేట కార్పొరేషన్‌లోని బాలాపూర్ మండల రేషన్ డీలర్లు ధర్నాకు ఉపక్రమించారు. స్థానికంగా ఉన్న కళాశ్రీ గార్డెన్‌లో అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం దిగివచ్చి రేషన్ డీలర్లకు న్యాయం చేయాలని కోరారు. ఇప్పటికే రేషన్ డీలర్లకు ఇస్తున్న అరకొర కమిషన్లతో చావలేక బతకలేక పోతున్నారని ఆవేదన వక్తం చేశారు. ప్రభుత్వంపైనా మాకు పూర్తిస్థాయి నమ్మకం ఉందని, న్యాయం చేస్తారని ఆశిస్తున్నామని అన్నారు. ప్రతి రేషన్ డీలర్‌కు ప్రతి నెల రూ.30వేల గౌరవవేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. సమ్మెకు ప్రతి రేషన్ డీలర్ సహకరించాలని కోరారు. రేపటి నుంచి రంగారెడ్డి జిల్లాలోని అన్ని రెవెన్యూ డివిజన్లు, మండలాల రేషన్ డీలర్లు సమ్మెలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ల జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణగౌడ్, వర్కింగ్ పెసిడెంట్ భానుచందర్, ప్రధాన కార్యదర్శి సత్తయ్య, బాలాపూర్ మండల అధ్యక్షుడు శశిధర్‌రెడ్డి, వెంకటేష్, కృష్ణ, భాస్కర్ రెడ్డి, రఫిక్, నర్సింహారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, సురేష్‌గుప్త, సుధాకర్‌రెడ్డి, తదితరులున్నారు.

సీఎంఆర్‌ఎఫ్ నిరుపేదలకు వరం

జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి



చెక్కులు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ తదితరులు

కందుకూరు: సీఎంఆర్‌ఎఫ్ పథకం నిరుపేదలకు ఓ వరంలాంటిదని జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.సురేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కందుకూరుకు చెందిన నిమ్మ ముత్యంరెడ్డికి రూ.60 వేలు, కొత్తగూడకు చెందిన సామ శ్రీలతకు రూ.55 వేలు మంజూరయ్యాయి. కాగా, ఆదివారం లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. . బీఆర్‌ఎస్ పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. మంత్రి సబితారెడ్డి ప్రత్యేక చొరవతో ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఎస్.రాజశేఖర్ రెడ్డి, కొత్తగూడ సర్పంచ్ మల్లారెడ్డి, మాజీ డైరెక్టర్ ప్రకాష్‌రెడ్డి, నాయకులు దీక్షిత్‌రెడ్డి, ప్రశాంత్‌చారి, బి.వెంకటేష్, సుధాకర్‌రెడ్డి, లోకేశ్వర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, ఐలయ్య పాల్గొన్నారు.

గోవిందాయిపల్లిలో వాటర్ ప్లాంట్ ప్రారంభం



రాఘవేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న తండావాసులు

కడ్తాల్: నిరుపేదలకు సేవలందిచండమే ఐక్యతా ఫౌండేషన్ లక్ష్యమని ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గోవిందాయిపల్లి తండా గ్రామ పంచాయతీలో ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన ఆర్‌ఓ వాటర్ ప్లాంట్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు. తండాల్లో శుద్ధమైన తాగునీటిని అందించడం కోసం వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా తండాలోని హనుమాన్ ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. తండా వాసులు రాఘవేందర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు భాస్కర్, సేవ్యా, మోహన్, నాయకులు శత్రునాయక్, నిరంజన్, రూప్‌సింగ్, బాల్యాబావోజీ, మాజీ సర్పంచ్ శ్రీరాములు, యువకులు మల్లేశ్, శివ, దేవా, ఫౌండేషన్ సభ్యులు, మహిళలు ఉన్నారు.

ప్రజల దాహార్తి తీరుస్తాం



బోర్ పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ సంగీత

తలకొండపల్లి: పైపులైన్ల లీకేజీలను అరికట్టడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో బోర్ డ్రిల్లింగ్ పనులు చేపడతామని సర్పంచ్ సంగీత అన్నారు. మండల పరిధిలోని వెల్జాల్ రచ్చకట్ట వద్ద మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్‌తో కలిసి బోర్ డ్రిల్లింగ్ పనులను సర్పంచ్ ఆదివారం ప్రారంభించారు. ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సహకారంతో గ్రామంలో వాటర్‌ట్యాంక్‌ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామంలోని ప్రతి వీధిలో మినీ వాటర్‌ట్యాంక్‌లను నిర్మించి తాగునీటి ఎద్దడిని తీరుస్తామన్నారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ముజీబుర్ రహ్మాన్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్, ఉప సర్పంచ్ అజీజ్, మహేష్‌నేత, ఎంపీటీసీ అంబాజీ, శ్రీను, శేఖర్, శ్రీకాంత్, అంజిరెడ్డి, బాలకుమార్‌గౌడ్, రవి, సుల్తాన్, శ్రీరామ్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



కందుకూరు: స్థానిక జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన 1997–98 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎంఆర్‌ఆర్ ఫంక్షన్‌హాల్‌లో సంతోషంగా గడిపారు. అలనాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులు మల్లారెడ్డి, భాస్కర్, పెంటారెడ్డి, దుర్గలత, సుదర్శన్, చంద్రమోహన్‌రెడ్డి, మల్లారెడ్డి, ఆనంద్‌కుమార్, ఎండీ ఫరీద్ ఘనంగా సన్మానించి వారి ఆశీస్సులు తీసుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎస్.శేఖర్‌గౌడ్, బి.వెంకటేష్, వెంకటేష్, కె.సుభాష్, డి.శ్రీనివాస్, ఎస్.జంగాచారి, రాజిరెడ్డి పాల్గొన్నారు.

ఆటల్లో గెలుపోటములు సహజం



విజేత జట్టుకు బహుమతులు అందజేస్తున్న రాఘవేందర్‌రెడ్డి

బీఆర్‌ఎస్ నాయకుడు రాఘవేందర్‌రెడ్డి

మహేశ్వరం: క్రీడలు శారీరక దారుఢ్యాన్ని, మానసికోల్లాసాన్ని పెంపొందిస్తాయని బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మర్యాద రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని మన్సాన్‌పల్లిలో మన్సాన్‌పల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ (ఎంపీఎల్–6) పోటీలు ముగిశాయి. పోటీల్లో గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. ప్రతి రోజు క్రీడలకు కొంత సమయాన్ని కేటాయించాలన్నారు. ఆటల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. ఓడిపోయిన వారు గెలుపు కోసం పట్టుదలతో కృషి చేయాలని సూచించారు. క్రీడల్లో ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి వారి ప్రోత్సాహానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఎంఆర్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ క్రికెట్ పోటీల్లో ఎంఆర్‌ఆర్(మర్యాద రాఘవేందర్‌రెడ్డి) జట్టు విన్నర్, మణికంఠ డాక్యుమెంటేషన్ జట్టు రన్నర్‌గా నిలిచారు. గెలుపొందిన జట్లు, మ్యాన్ ఆఫ్ ద సిరీస్, మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌లకు ట్రోఫీలు, షీల్డులు ఎంఆర్‌ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సౌజన్యంతో అందజేసి అభినందించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు కంది రమేశ్, ఉప సర్పంచ్ నర్సింహయాదవ్, బీఆర్‌ఎస్ నాయకులు పబ్బ అంజనేయులు గౌడ్, మహేష్, రాఘవేందర్ గౌడ్, కృష్ణ, కుమార్, కిరణ్ రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

కల్వకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

- వంశీచంద్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో నాయకులు

తలకొండపల్లి: కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ఆ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి స్వీట్లు పంచారు. వృద్ధులు, చిన్నారులకు పండ్లు పంచారు. కార్యక్రమంలో టీపీసీసీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మోహన్‌రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ అజీం,జిల్లా ఉపాధ్యక్షుడు భగ్‌వాన్‌రెడ్డి,డీసీసీ ప్రధాన కార్యదర్శులు అంజయ్యగుప్తా,రవీందర్‌యాదవ్, మహేష్, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు విష్ణుగౌడ్, యూత్‌కాంగ్రెస్‌అధ్యక్షుడుజనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆమనగల్లు మండలంలో..

ఆమనగల్లు: మండలంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే, ఎఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద పీసీసీ సభ్యుడు అయిల శ్రీనివాస్‌గౌడ్ కేక్ కట్ చేశారు. స్థానిక ఆస్పత్రుల్లో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, మండల అధ్యక్షుడు రాములు, పట్టణ అధ్యక్షుడు నారయ్య, కాంగ్రెస్ నాయకులు కృష్ణనాయక్, శ్రీశైలం, జహంగీర్, బాబా, రాఘవేందర్, సురేశ్‌నాయక్, రాజు, శ్రీకాంత్, ఫరీద్, వాటర్‌బాబా పాల్గొన్నారు.

రెండో విడత గొర్ల పంపిణీ చేపట్టండి

మంత్రి తలసానిని కలిసిన శేరిగూడ గొర్రెల కాపర్లు



మంత్రి తలసానికి వినతిపత్రం అందజేస్తున్న సొసైటీ సభ్యులు

ఇబ్రహీంపట్నం రూరల్: ఎస్ఆర్‌డీపీ స్కీం ద్వారా రెండో విడత గొర్రెల పంపిణీ చేయాలని పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను శేరిగూడ గొర్రెల కాపర్లు కోరారు. ఆదివారం నగరంలోని మంత్రి నివాసానికి వెళ్లిన బీరప్ప స్వామి ప్రైమరీషిప్ బ్రీడర్స్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ శేరిగూడ సంఘం సభ్యులు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. మంత్రి శ్రీనివాస్ యాదవ్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. గొర్రెల కాపర్లకు ప్రభుత్వం ఎల్లవేళలా అండగా నిలుస్తోందని అన్నారు. వారి ఆర్థికాభివృద్ధి తోడ్పాటునందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాము యాదవ్, శేరిగూడ బీరప్పస్వామి ప్రైమరీషిప్ బ్రీడర్స్ కోఆపరేటివ్ లిమిటెడ్ అధ్యక్షుడు క్యామ శ్రీకాంత్, కృష్ణ,శ్రీశైలం, శ్రీను తదితరులు పాల్గొన్నారు .

నేడు విద్యుత్ విజయోత్సవ సభ

కందుకూరు: తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని సామ నర్సింహారెడ్డి ఫంక్షన్ హాల్లో నిర్వహించనున్న విద్యుత్ విజయోత్సవ సభకు మంత్రి సబితారెడ్డి రానున్నట్లు జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న కార్యక్రమానికి బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున హాజరుకావాలని ఆయన కోరారు.

వెంకట్‌రెడ్డికి పరామర్శ



ఆస్పత్రిలో వెంకట్‌రెడ్డిని పరామర్శిస్తున్న నర్సింహారెడ్డి

బడంగ్‌పేట్: కాంగ్రెస్ పార్టీ బడంగ్‌పేట కార్పొరేషన్ అధ్యక్షుడు పెద్దబావి వెంకట్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో కాచిగూడలోని ప్రతిమ హాస్పిటల్‌లో చికిత్స తీసుకుంటున్నారు. ఆదివారం విషయం తెలుసుకున్న బడంగ్‌పేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిగురింత నర్సింహారెడ్డి వెళ్లి వెంకట్‌రెడ్డిని పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని కోరారు. కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు రాళ్లగూడం సంతోషి శ్రీనివాస్‌రెడ్డి, అరుణ్‌రెడ్డి పాల్గొన్నారు.

రెజ్లర్లకు మద్దతుగా నిరాహార దీక్ష: జెడ్పీటీసీ



సమావేశంలో మాట్లాడుతున్న అనురాధ

ఆమనగల్లు: మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న బీజేపీ ఎంపీపై చర్యలు తీసుకోవాలని కొన్నిరోజులుగా ఢిల్లీలో మహిళా రెజ్లర్లు చేస్తున్న ఆందోళనకు మద్దతుగా ఆమనగల్లు పట్టణంలో మంగళవారం టీఆర్‌ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఒకరోజు నిరాహార దీక్ష చేపడుతున్నట్లు జెడ్పీటీసీ సభ్యురాలు అనురాధ తెలిపారు. ఆమనగల్లు పట్టణంలో ఆదివారం అనురాధ మాట్లాడుతూ.. బీజేపీ ఎంపీపై చర్యలు తీసుకోకుండా ఆందోళన చేస్తున్న మహిళా రెజ్లర్లపై పోలీసులు దాడి చేయడం సిగ్గుచేటని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ బీజేపీ ఎంపీపై చర్యలు తీసుకోకుండా మీనమేషాలు లెక్కపెట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరాహార దీక్షలో మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొనాలని కోరారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ రాధమ్మ, కోనాపూర్ ఎంపీటీసీ సరిత తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ఇబ్రహీంపట్నం రూరల్: నిరుపేదలకు అండగా ఉంటానని బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశ్ పేర్కొన్నారు. ఆదిబట్ల మున్సిపాలిటీ బొంగ్లూర్‌లో ఆదివారం ఆయన పర్యటించారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన బండ ఐలేశ్ కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. అనంతరం మాజీ సర్పంచ్ పల్లె రేణుక సదానందం గౌడ్ తల్లి ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.